# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 24, మే 2026


## జూన్ 2న సీఎం పర్యటన

**✳ కొత్తగూడలో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

కెరమెరి, మే 23, ప్రభాతవార్త:



జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొఠారి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మార్మాట్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ స్థలాన్ని సందర్శించిన అధికారులు భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా మిగతా 2లో..



ధాన్యం సేకరణ, తరలింపు, నిల్వ ప్రక్రియలు

## పకడ్బందీగా నిర్వహించాలి

**✳ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త

జిల్లాలో రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యం తరలింపు, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలను సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) గోదామును బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ కృష్ణలతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదాములో నిల్వ ఉన్న ధాన్యం పరిస్థితి, దిగుమతి వేగం, భద్రతా చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని సేకరిస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వర్షాలు, మిగతా 2లో..

## జొన్న పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపడతాం

**✪ నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

భైంసా, మే 23, ప్రభాతవార్త:

జిల్లాలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. పంట విక్రయాల విషయంలో రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శనివారం భైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలుపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్‌తో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వివరాలు, పూర్తయిన కొనుగోళ్లు, ఇంకా కొనుగోలు చేయాల్సిన పంటల లెక్కలను అధికారులతో సమీక్షించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. సరిపడినంత మంది హమాలీలు, లారీలను సమకూర్చుకుని కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగిస్తున్నామని వివరించారు. ధాన్యం తూకం పూర్తయిన వెంటనే గోదాములకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కాలని, అమ్మకంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన జొన్న, మొక్కజొన్న వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రోజువారీగా లారీల ద్వారా గోదాములకు తరలించాలని సూచించారు. తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పంటల కొనుగోలును నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. భైంసా డివిజన్ లోని అన్ని మండలాల తహసీల్దార్లతో పంటల కొనుగోలు పురోగతిపై ఆరా తీశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, భైంసా డివిజన్ తహసీల్దార్లు, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ భవేష్ మిశ్రా పునరుద్ఘాటించారు.




పారదర్శకంగా వ్యవసాయ భూముల విలువల పెంపు వివరాలను

## నమోదు చేయాలి

ఆసిఫాబాద్, మే 23, ప్రభాతవార్త :

రాష్ట్రంలో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూముల విలువలు పెంపు వివరాలు పారదర్శకంగా నమోదు చేయాలనీ సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. శనివారం హైదరబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కల్లెక్తర్లు, అదనపు కల్లెక్టర్లు, రాజస్వ మండలదికారులు, సబ్ కల్లెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల మిగతా 2లో..








ఉద్యోగ మేళాల ద్వారా

## నిరుద్యోగులు ఉపాధి పొందాలి

ఆసిఫాబాద్, మే 23, ప్రభాతవార్త :

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉపాది అవకాశాలు మేరు పర్చుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు. శనివారం సమీకృత సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా యువజన, క్రీడల శాఖ అద్వార్యములో యువజన వారోత్సవాల కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు కార్పోరేట్ కంపెనీలు ఆకర్షిణమయైన జీతాలు అందిస్తున్నాయని, మే 5 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాబ్ మేళాలో మిగతా 2లో..

# కొనుగోలు కేంద్రాల్లో కోతల రాయుళ్ళు..

- పలు సెంటర్లలో క్వింటాలుకు పది కిలోల కోత పెడుతున్నారని ఆరోపణలు
- అడిగేవారు లేక హద్దుమీరుతున్న నిర్వాహకులు
- అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ చైర్మన్ సిద్ధి రమేష్ డిమాండ్



**చెన్నూరు, మే 23, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని పలుగ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను నిండా ముంచుతున్నారని బీసీ జేఏసీ ఛైర్మెన్ సిద్ధి రమేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులను తీవ్రంగా దోపిడీ చేయడం బాధ కలిగిస్తోందని అన్నారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తుంటే, అక్కడి నిర్వాహకులు అనేక అక్రమాలకు పాల్పడుతూ రైతులను నిలువునా ముంచుతున్నారని ఆరోపించారు. వడ్ల కొనుగోలు సమయంలో రైతులకు ట్రక్ సీడ్ ఇవ్వకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం అత్యంత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని తరలించడానికి భారీ ఖర్చులు భరిస్తున్నప్పటికీ, ట్రక్ సీడ్ ఇవ్వకుండా కొనుగోలు చేయడం. హమాలి ఖర్చులు రైతులే భరించడం వల్ల రైతులకు అదనపు భారం అవుతుందన్నారు. ప్రతి 40 కిలోల బస్తాకు ఐదు కిలోల వరకు అక్రమంగా కటింగ్ చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా తరుగుదల పేరుతో రైతుల శ్రమను దోచుకోవడం దారుణమని, రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు మాత్రం ఈ అక్రమాలను చూసీ చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ విధానాలు క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని, మధ్యవర్తులు, కొంతమంది నిర్వాహకుల వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుండి అక్రమంగా ఐదు కిలోల తరుగుదల చేస్తున్న సిబ్బందిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో పారదర్శకంగా తూకాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు సరైన రసీదులు ఇవ్వాలని సూచించారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే రైతు సంఘాలు, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సిద్ధి రమేష్ యాదవ్ హెచ్చరించారు.

# కొనసాగుతున్న ఐకేపి విఓఏల సమ్మె

- డిమాండ్ల సాధనకై ఎంపీడీఓ, తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేత



**కాగజ్‌నగర్ రూరల్, మే 23, ప్రభాతవార్త :**

ఐకేపి విఓఏలు తమ న్యామైన డిమాండ్‌ల కోసం చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. ఈ సమ్మె శనివారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వి.ఓ.ఏలు ఆందోళన కొనసాగిస్తూ, మండల ఎంపీడీఓ, తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వి.ఓ.ఏలకు కనీస వేతనం అమలు చేయాలని, వి.ఓ.ఏలకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, వి.ఓ.ఏలకు రూ.10 లక్షల బీమా సదుపాయం కల్పించాలని, విఓఏలకు సీసీ/లు ప్రమోషన్లు ఇవ్వాలని తమ ప్రధాన డిమాండ్‌లతో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏల అధ్యక్షురాలు ఎం. వనిత, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు ఆదే తిరుపతి, పి. గీత, రేహానా, పెంటయ్య, గణేష్, లత, సంధ్య, వినోద్ తదితర వి.ఓ.ఏలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త**

బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ప్రమాదంలో నష్టపోయిన లత నివాసాన్ని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించి, ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యుల నుండి తెలుసుకున్నారు. ఈ ప్రమాదం జరగడం ఎంతో దురదృష్టకరమని పేర్కొంటూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు విద్యుత్ పరికరాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సహాయం చేసి, ప్రమాద తీవ్రతను తగ్గించడంలో కీలక పాత్ర పోషించిన స్థానిక యువతను ప్రత్యేకంగా అభినందించారు. వారి అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం, పరిహారం అందించాలని సంబంధిత అధికారులను కోరారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ కమల, 19వ వార్డు కౌన్సిలర్ సిమ్రాన్‌ఖలీం, బెల్లంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్‌ఎస్ నాయకులు రాకేష్, ఖలీల్, రెవెన్యూ ఆర్ఐ రమేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుర్మే మహేందర్‌కు మాల మండల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**నేరడిగొండ, మే 23, ప్రభాతవార్త:**

నేరడిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుర్మే మహేందర్‌కు మాల మండల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రమంగా ఎదిగి అనేక బాధ్యతలు నిర్వర్తించిన కుర్మే మహేందర్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. దళిత సమాజానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొంటూ, ఈ పదవి రావడానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ సోయం బాపురావు, ముఖ్యంగా బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్‌కు మాల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాల సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆడేళ్ళ, మాల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మే నారాయణస్వామి, నాయకులు చిప్పరి రాజేశ్వర్, దావుల శ్రీనివాస్, అరవింద్ కుమార్, దావుల ప్రశాంత్, మద్దెల దయాకర్, నవీన్ కంటిగ, క్రాంతి కుమార్, కృష్ణ, బంటి పాల్గొన్నారు.

### ధాన్యం సేకరణ, తరలింపు, నిల్వ ప్రక్రియలు

# పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

తేమ లేదా ఇతర కారణాల వల్ల నష్టపోకుండా వెంటనే గోదాములకు తరలించి, శాస్త్రీయ విధానాల్లో నిల్వ చేయాలని అధికారులకు సూచించారు. గోదాములకు చేరిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా దిగుమతి చేసి, తగిన విధంగా ఎత్తిపోతులు, కవరింగ్, రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు తమకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, సకాలంలో సీఎంఆర్ (కష్టం మిల్లింగ్ రైస్) అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తదనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలోని సింగరేణి క్లబ్, బూదకలాన్ గ్రామంలోని సింగరేణి క్లబ్‌ను సందర్శించి, ధాన్యం నిల్వకు వీలైన అదనపు స్థలాలను పరిశీలించారు. అవసరమైన అనుమతులు త్వరితగతిన పొందించి, అందుబాటులో ఉన్న ప్రాంగణాలను గోదాములుగా వినియోగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే కాసిపేట మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్‌ను తహసిల్దార్ సునీల్ దేశ్‌పాండేతో కలిసి పరిశీలించి, అవసరమైతే తాత్కాలిక నిల్వ కేంద్రంగా ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని సమత రైస్ మిల్లును తహసిల్దార్ సదానందంతో కలిసి పరిశీలించి, కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం దిగుమతి వేగాన్ని పెంచాలని మిల్ యాజమాన్యానికి ఆదేశించారు. అవసరాన్ని బట్టి హమాలీల సంఖ్యను పెంచి, లోడింగ్, అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం సేకరణ నుండి మిల్లింగ్ వరకు ప్రతి దశలో పారదర్శకత, సమర్థత ఉండేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## పారదర్శకంగా వ్యవసాయ భూముల విలువల పెంపు వివరాలను నమోదు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

25 లోపు వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు విలువల పెంపు వివరాలను నమోదు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యు చైర్మన్ గా జడ్పి సిఇఓ, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా, గ్రామీణ ప్రాంతాలలో రాజస్వ మండల అధికారి చైర్మన్ గా, తహశిల్దార్లు, మండల ప్రజా పరిషత్ అధికారులు సభ్యులుగా ఉంటారని, ఈ నెల 25 లోగా కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. సమీకృత కల్లెక్టరేట్ భవన సముదయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా రెవెన్యు అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ ఆర్డిఓ లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములు విలువల పెంపు పక్రియను పారదర్శకంగా చేపడత్తమన్నారు. పట్టాణ , గ్రామీణ ప్రాంతాల కమిటి సమావేశాలను ఈ నెల 25న కల్లెక్టరేట్‌లో నిర్వహించేందుకు పూర్తి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 2న సీఎం పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ, అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఉద్యోగ మేళాల ద్వారా

## నిరుద్యోగులు ఉపాధి పొందాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆసిఫాబాద్ జిల్లా నుండి 11 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఎంపిక అయ్యారని అన్నారు. యువజన వారోత్సవాలలో భాగంగా మే - 18 నుండి మే 23 వరకు రోజుకో కార్యక్రమము నిర్వహించడం జరిగిందన్నారు ఈ నెల 21 న క్రీడాదినోత్సవము రోజున క్రీడాకారులకు ఆటలపోటీలు నిర్వహించడము జరిగిందని, ఉద్యోగా మేళాలో ఉద్యోగాలు సాధించిన 11 మందికి నియామక పత్రాలను, క్రిడాపోటిలలో పాల్గొన్న వారికి షీల్డ్ తో పాటు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా యువజన, క్రిడల శాఖా అధికారి అశ్వక్ అహ్మద్, జిల్లా ఇండిస్టియల్ మేనజర్ అశోక్ ,వ్యాయమ ఉపాద్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో దివ్య ప్రసాద సేవ

### - పాల్గొన్న యువనేత బాజీరావ్ పాటిల్

**భైంసా, మే 23, ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన "దివ్య ప్రసాద సేవ" కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం యువనేత బాజీరావ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పటేల్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జాతీయ యువమోర్చా సభ్యులు పీఎం సాయి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమ్మ రెడ్డి, అశోక్ ముస్తాపురేలను ఆయన కలుసుకున్నారు.



## శ్రీ మురళీ మెమోరియల్ క్రికెట్ అకాడమీ నూతన వేదిక ప్రారంభం

### - ఎమ్మెల్యే వినోద్ చేతుల మీదుగా సోమవారం రోజున ప్రారంభం


**బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ మురళీ మెమోరియల్ క్రికెట్ అకాడమీ నూతన వేదికను సోమవారం రోజు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ప్రారంభించనున్నారు. గత సంవత్సరం నుంచి బెల్లంపల్లిలో ఈ అకాడమీ విజయవంతంగా నిర్వహించబడుతూ వస్తోంది. అయితే ఇప్పటి వరకు ఉన్న స్థలం ఇరుకుగా ఉండటంతో, క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో నిర్వాహకులు విశాలమైన నూతన స్థలాన్ని ఎంపిక చేశారు. ఇప్పటివరకు అకాడమీ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది యువ క్రీడాకారులు వివిధ ప్రాంతాల్లో జరిగిన టోర్నమెంట్లలో పాల్గొని ప్రతిభ కనబరిచి బెల్లంపల్లి ప్రాంతానికి మంచి పేరు తెచ్చారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కొత్త వేదిక విస్తారంగా ఉండటంతో క్రీడాకారులు నాణ్యమైన శిక్షణ పొందేందుకు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పట్టణంలోని పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని అకాడమీ నిర్వాహకుడు అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.

## రైతుల పట్ల ఎమ్మెల్యే నిర్లక్ష్యం

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్

**బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త**



బెల్లంపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులపై బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండే ఎండల్లో రైతులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నప్పటికీ, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే ఒక్క వడ్ల కొనుగోలు కేంద్రాన్నైనా సందర్శించకపోవడం దారుణమని, రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి ప్రదర్శనల రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పర్యటన పేరుతో మామిడి తోటల్లో విందులు ఏర్పాటు చేయడం రైతుల కష్టాలపై అవగాహన లేకపోవడాన్ని సూచిస్తోందని విమర్శించారు. రైతుల కోసం వచ్చారా? లేక స్వప్రయోజనాల కోసంనా? అన్న సందేహం కలుగుతోందని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ అభివృద్ధి చెందదు అని పేర్కొంటూ, వెంటనే చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# దైనందిన జీవితంలో వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలి

### - మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**నస్పూర్, మే 23, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయం వ్యాయామం, యోగ కు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన క్రీడా ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 18వ తేదీన ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ, మారథాన్ ఫిజికల్ లిటరసీ, 19వ తేదీన కెరీర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ఎం



పవర్ స్కిల్స్, ఎం పవర్ ఫ్యూచర్, 20వ తేదీన యూత్ లీడర్ షిప్ సమ్మిట్, 21వ తేదీన ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే, 22వ తేదీన సర్వ్ అండ్ సపోర్ట్ యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ, 23వ తేదీన ఉద్యోగ సాధన కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్ వంటి కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో వివిధ జిల్లా శాఖల అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యకర జీవనశైలి, యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నియంత్రణ, నైపుణ్యాభివృద్ధి, ప్లాస్టిక్ రహిత సమాజం తదితర అంశాలపై చర్చలు, చిత్రలేఖన పోటీలు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల అందజేత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు, స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని విభాగాలలో విజయవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం చిత్రలేఖనం, క్రీడ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ అభివృద్ధి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా, మే 23, ప్రభాతవార్త:**

విద్యతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు చదువులో రాణించి అనుకున్న గమ్యానికి చేరుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సూచించారు. శుక్రవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, మెమొంటోలను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకే గత కొన్ని సంవత్సరాలుగా అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు చదువుల్లో ప్రతిభ కనబరిచి, వారు ఉపన్యాసాలు ఇస్తుంటే ఎంతో సంతోషం అనిపించిందని, కుటుంబంలో ఒకరు విద్యావంతులైతే ఆ కుటుంబమే బాగుపడుతుందని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లిదండ్రులను విస్మరించవద్దని, విద్యా, వైద్యం, సాగునీరు లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని, విద్యాభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు రావడంతో ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ జనసంద్రమైంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సైతం ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, విద్యార్థులు మాట్లాడుతూ అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించడం మంచి పరిణామమని కొనియాడారు. అనసూయ పవార్ ట్రస్ట్, ఎస్ఎస్ స్టడీ సర్కిల్ ద్వారా నియోజకవర్గంలో వందలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, అంబలి పంపిణీ

**ఆసిఫాబాద్ టౌన్, మే 23, ప్రభాతవార్త :**

ప్రజల వేసవి తాపాన్ని తీర్చడానికి కోవ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లని త్రాగునీరు, అంబలి పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. శనివారం ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన చల్లని త్రాగునీరు, అంబలి కేంద్రం జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీరుస్తోందని మునిసిపల్ కౌన్సిలర్ సలాం బిన్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, అరుణ, రూపేష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సారంగాపూర్, మే 23, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మండల వ్యవసాయ మార్కెట్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది, కౌట్ల పీఏసీఎస్ చైర్మన్ ఆయిర నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధర రూ.3699 కావున రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే జొన్న పంటను విక్రయించాలని, దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. నెల రోజుల నుంచి రైతులు ఎదురుచూస్తున్న కాటా ప్రారంభించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయకాంత్ రావు, ఆర్ఐ వెంకట నర్సయ్య, గోదాం ఇంచార్జి సోమ్లా నాయక్, నాయకులు భూమారెడ్డి, నారాయణ రెడ్డి, సోహెల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# ఉత్పత్తి లక్ష్యాల సాధనపై అధికారుల దిశానిర్దేశం

## - కాసిపేట01 గనిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షలు

**మందమర్రి, మే 23, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాల్లో భాగంగా మందమర్రి ఏరియాలోని కాసిపేట01 ఇన్‌క్లైన్ భూగర్భ గనిలో ప్రత్యేక సమీక్ష సమావేశాలు ఘనంగా నిర్వహించారు. గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ఉద్యోగులతో విడివిడిగా జరిగిన ఈ సమావేశాల్లో ఉత్పత్తి లక్ష్యాల సాధన, రక్షణ ప్రమాణాలు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశాలకు పలువురు అధికారులు హాజరై ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కాసిపేట01 ఇన్‌క్లైన్ గని మందమర్రి ఏరియా అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందన్నారు. క్లిష్టమైన భూగర్భ పరిస్థితుల్లోనూ ఉద్యోగులు క్రమశిక్షణతో, రక్షణ ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. గని చరిత్ర, ఉత్పత్తి సామర్థ్యం, కార్మికుల నైపుణ్యం సింగరేణి సంస్థకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక ప్రయోజనాలపై కూడా యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. సమావేశంలో భూగర్భ గనులలో సురక్షితమైన పని వాతావరణం, శాస్త్రీయ రక్షణ చర్యలు, సంక్షేమ పథకాలు, ఫైనాన్స్ అంశాలపై అధికారులచే ఉద్యోగులకు అవగాహన కల్పించారు. గనులలో బొగ్గు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్లో కాసిపేట01 గని బొగ్గుకు ఉన్న డిమాండ్‌ను నిలబెట్టుకోవడం ప్రతి కార్మికుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీ.ఎం. జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏ.జి.ఎం. ఎఫ్ అండ్ ఎ ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, డీజీఎం పర్సనల్ సీహెచ్ అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్, కాసిపేట01 గని మేనేజర్ సతీష్, ఐఈడీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, సంక్షేమ అధికారి గౌస్ జీషాన్, గని అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బతో బర్రెల కాపరి మృతి

## - పెద్దనపల్లి గ్రామంలో విషాదం

**బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త**



బెల్లంపల్లి ప్రాంతంలోని పెద్దనపల్లి గ్రామంలో వడదెబ్బ కారణంగా ఓ బర్రెల కాపరి మృతి చెందిన ఘటన గురువారం తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామస్తుల వివరాల ప్రకారం, పెద్దనపల్లి గ్రామానికి చెందిన పోలగాని వెంకటేష్ (తండ్రి పోశం) రోజువారీగా బర్రెల కాపరిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. గురువారం ఉదయం సాధారణంగానే బర్రెలను మేపడానికి వెళ్లిన వెంకటేష్, మధ్యాహ్నం మండుతున్న ఎండలో ఎక్కువసేపు గడిపి సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే అతను తీవ్ర అస్వస్థత, నీరసం, వడదెబ్బ లక్షణాలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. పరిస్థితి విషమించడంతో వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ, వడదెబ్బ తీవ్రత కారణంగా అతను ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనతో వెంకటేష్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.



ఉపాధి కూలీలకు మజ్జిగ, అరటిపళ్లను పంపిణీ చేస్తున్న మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది

# ఉపాధి కూలీలకు పండ్లు, మజ్జిగ అందించిన మార్కెట్ చైర్మన్

**సారంగాపూర్, మే 23, ప్రభాతవార్త:**

మండలంలోని స్వర్ణ గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు చేరుకుని, అక్కడ పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాది వేసవి తాపాన్ని తట్టుకోవడం కోసం మజ్జిగ, అరటిపళ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పని చేసే దగ్గర అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయమే పనులు ప్రారంభించి, తొందరగా ముగించుకొని వెళ్లాలని సూచించారు. కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అక్కడున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గంగాధర్, గ్రామ నాయకులు, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**మందమర్రి, మే 23, ప్రభాతవార్త**



మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ దుండిగల్‌లోని బహదూర్‌పల్లికి చెందిన ఒడ్డెపల్లి రామయ్య (52) వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల మందమర్రి రాధాకృష్ణనగర్‌కు చెందిన తన అన్న ఒడ్డెపల్లి లక్ష్మీనారాయణ కుమారుడు మరణించడంతో, మే 18న జరిగిన పెద్దదిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు మందమర్రికి వచ్చాడు. కార్యక్రమం అనంతరం అదే రోజు ఉదయం 11 గంటల ప్రాంతంలో తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరిన రామయ్య, మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంటికి వెళ్తున్నట్లు తెలిపాడు. సాయంత్రం 6:30 గంటల సమయంలో భార్య స్వరూప ఫోన్ చేయగా "ఇప్పుడే బయలుదేరాను" అని చెప్పినట్లు సమాచారం. అనంతరం రాత్రి 8:30 గంటలకు కుమార్తె రవళి ఫోన్ చేయగా స్పందించకపోవడంతో పాటు, కొద్దిసేపటికే అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆందోళన చెందిన బంధువులు, కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా రామయ్య ఆచూకీ లభించకపోవడంతో అన్న లక్ష్మీనారాయణ మందమర్రి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు క్రైమ్ నంబర్ 119/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### అదృశ్యమైన వ్యక్తి ఆనవాళ్లు..

రామయ్య సుమారు 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు, లావుగా, చామనఛాయ రంగుతో ఉంటాడు. ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు తెలుపు రంగు చొక్కా, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వ్యక్తికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.

# చంద్రవెల్లి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రం పరిశీలన

**బెల్లంపల్లి, మే 23, ప్రభాతవార్త**



బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామపంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, జిల్లా అడిషనల్ కలెక్టర్ మనోజ్ కుమార్, సంబంధిత అధికారులతో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్లు కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే లారీల ఏర్పాటులో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, సంచుల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదుపాయాలు పూర్తిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. హమాలీలు, కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులు పరస్పరం సమన్వయంతో వ్యవహరిస్తూ కొనుగోలు ప్రక్రియను సాఫీగా కొనసాగించేలా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న సోమన్‌పల్లి సర్పంచ్

## - పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేత


**చెన్నూరు, మే 23, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు గ్రామ ప్రజల సహకారంతో పనులు చేస్తున్నామని సర్పంచ్ తోకల మల్లేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని సోమన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ తోకల మల్లేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి విద్యార్థులను సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కమ్మగొని సాయిశరణ్య, 549 మార్కులు, దుర్గం వైష్ణవి, 548 మార్కులు, తోకల శృతి 538 మార్కులు సాధించినందుకు గాను వారిని శాలువాతో సన్మానించి నగదు పురస్కారం అందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముధోల్ నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తే మా సంకల్పం: ప్రజా ట్రస్ట్ బోస్లే మోహన్ రావు పటేల్

**భైంసా, మే 23, ప్రభాతవార్త:**



ముధోల్ నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థుల నిమిత్తం ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులను విద్యాపరంగా మరింత ప్రోత్సహిస్తూ, వారి భవిష్యత్తు బంగారు బాటలో పయనించాలనే లక్ష్యంతో మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందిస్తున్నారు. ముధోల్ నియోజకవర్గం విద్యారంగంలో ఎప్పటికీ ముందంజలో ఉండాలనే గొప్ప సంకల్పంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని గత 3 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్నట్లు ప్రజా ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. కేవలం అభినందన సభలకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులను ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ వారి విజయానికి ముందుగానే బాటలు వేస్తున్నారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ప్రజల్లో, విద్యార్థుల్లో మమేకమై సేవా కార్యక్రమాలతో ముందుకు వచ్చారు. ఆ రోజు మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలే, ఈ రోజు అనేక మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.